# గన్ మిస్ ఫైర్.. మహిళకు తీవ్రగాయాలు

హైదరాబాద్, జులై 30 :గన్ మిస్ ఫైర్ కావడంతో మహిళకు తీవ్రగాయాలైన ఘటన హైదరాబాద్ నగర పరిధిలో చోటుచేసుకుంది.

నార్సింగిలోని గంధంగూడలో ఆర్మీ రేంజ్‌లో జవాన్లు ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా తుఫాకీ ఒక్కసారిగా మిస్ ఫైర్ అయింది. ఈ క్రమంలో బుల్లెట్ సమీపంలోని ఓ ఇంట్లో ఉన్న మహిళ కాలులోంచి దూసుకెళ్లింది.

ఈ ప్రమాదంలో మహిళ తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. గమనించిన స్థానికులు ఆమెను హుటాహుటిన చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.

బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న నార్సింగి పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.


# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com


**చురక**

అసెంబ్లీలో విద్యుత్తు
ఆవాహన మంటలు
అవినీతి ఉందో లేదో
అది తేల్చే తంటలు.

దర్యాప్తులో నిజాయితీ
దాపరికం లేని బాట
సర్కారుకు జారవిడిస్తే
చెడు పేరు జనం నోట



–వేల్పుల నారాయణ
9440433475


హైదరాబాద్ బుధవారం 31-7-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:286 పేజీలు:6 వెల: రూ.1/-


# రైతులకు మేలు జరిగింది.. నా జన్మ ధన్యమైంది..




**–రైతుల ఖాతాల్లో ..12,289 కోట్లు జమ**
**–సంతోషం వ్యక్తం చేసిన సీఎం రేవంత్**
**–రుణమాఫీ రెండో విడత నిధులు విడుదల**
**–రైతు ప్రయోజనాలే ముఖ్యమన్న సీఎం రేవంత్**
**-10.84 లక్షల మంది రైతులకు రుణమాఫీ వర్తింపు**
**–రూ.లక్షన్నర లోపు రుణాలన్నీ మాఫీ**
**–ప్రతి నిమిషం ప్రజల కోసమే ఆలోచన**
**–పేదలకు మేలు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వ**
**–ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

హైదరాబాద్, జులై 30 :రాజకీయ ప్రయోజనాలు కంటే రైతు ప్రయోజనాలే ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ అసెంబ్లీ వద్ద రెండో విడత రుణమాఫీ నిధులను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ని ఇబ్బందులున్నా రెండో విడత రుణమాఫీ చేశామన్నారు. రుణమాఫీ చేయడంతో తమ జన్మ దన్యమైందన్నారు. ఎంత నష్టం వచ్చినా రైతులు వ్యవసాయం వదలడం లేదని గుర్తు చేశారు. రైతులను ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడటం కోసం రుణమాఫీ దోహదపడుతుందన్నారు.

**రాహుల్ సంకల్పమే..**

రైతు రుణమాఫీ రాహుల్ గాంధీ సంకల్పమే అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రుణమాఫీ చేశామని చెప్పారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధిని ఎవరూ సంకించాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ రైతుల పక్షమే అని నిరూపించిందని చెప్పారు. పంటల బీమా, ఆహార భద్రత పథకాలు అమలు చేసింది కాంగ్రెస్ అని అన్నారు. బ్యాంకులతో వన్‌టైమ్ కాదు ఫుల్‌టైమ్ సెటిల్‌మెంట్ చేశామన్నారు. అలాగే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు.

**ప్రతి నిమిషం ప్రజల కోసమే ఆలోచన : భట్టి**

తమ ప్రభుత్వం ప్రతి నిమిషం ప్రజల కోసమే ఆలోచిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రూ.రెండు లక్షల రుణమాఫీ సాధ్యం కాదన్న నోరులు మూయించి అమలు చేశామని చెప్పారు. తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు.

ఈ రోజు రూ.లక్షన్నర రుణాలను మాఫీ చేశామని తెలిపారు. రాహుల్ సంకల్పం వల్లే రుణమాఫీ అమలు చేశామన్నారు.

ఈరోజు జరిగిన కార్యక్రమంలో రూ. 12,289 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సుమారు 10.84 లక్షల మంది రైతులకు రూ.లక్షన్నర రుణమాఫీ వర్తించిం దన్నారు. ఆగస్టు లోగా మూడో విడత రుణమాఫీ అవుతుందని చెప్పారు. జిల్లాల వారీగా రుణమాఫీ వివరాల ను ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ కుమార్, రాజనర్సింహ, సీతక్క, శ్రీధర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాల వారీగా..**

జిల్లాల వారీగా చూస్తే.. నల్గొండ జిల్లాలో 51వేల 515 రైతుల ఖాతాల్లో 514 కోట్లు , నాగర్ కర్నూల్ జిల్లాలో 32వేల 406 రైతుల ఖాతాల్లో 312 కోట్లు, సంగారెడ్డి జిల్లాలో 27వేల 249 రైతులకు 286 కోట్లు, సిద్దిపేట జిల్లాలో 27వేల 875 రైతులకు 277 కోట్లు, సూర్యాపేట జిల్లాలో 26వేల 437రైతులకు 250 కోట్లు ప్రభుత్వం జమ చేసింది. ఖమ్మం జిల్లాలో 33వేల 942రైతులకు 262 కోట్లు, రంగారెడ్డి జిల్లాలో 24వేల ఏడుమంది రైతులకు 229 కోట్లు, మెదక్ జిల్లాలో 22వేల 850మంది రైతులకు 216 కోట్లు, వికారాబాద్ జిల్లాలో 23వేల 912మంది రైతులకు 240 కోట్లు, మహబూబ్‌నగర్ జిల్లాలో 22వేల 253మంది రైతులకు 219 కోట్లు, నిజామాబాద్ జిల్లాలో 23వేల 769మంది రైతులకు 219 కోట్లు, కరీంనగర్ జిల్లాలో 21వేల 785మంది రైతులకు 207 కోట్లు జమ చేసింది. కామారెడ్డి జిల్లాలో 24వేల 816మంది రైతులకు 211 కోట్లు, నిర్మల్ జిల్లాలో 18వేల 728మంది రైతులకు 196 కోట్లు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 18వేల 127మంది రైతులకు 177 కోట్లు విడుదల చేశారు. జగిత్యాల జిల్లాలో 17వేల 903మంది రైతులకు 169 కోట్లను రుణమాఫీ కింద ప్రభుత్వం జమ చేసింది.

# అభివృద్ధికి నిధులు కేటాయించండి.. సీఎంను కోరిన ఎమ్మెల్యే ధన్ పాల్



హైదరాబాద్, జులై 30 :నిజామాబాద్ అర్బన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఛాంబర్ లో రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అర్బన్ నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి అర్బన్ ఎమ్మెల్యే తీసుకెళ్లారు.

అర్బన్ లో రోడ్స్ అండ్ డ్రైనేజీ అస్తవ్యస్థంగా ఉన్నాయని, నగరంలో తాగునిటీ సమస్య స్టాంవాటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర అంశాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించారు. ఎస్ డి ఎఫ్ ఫండ్ రూ.పది కోట్లు వెంటనే విడుదల చేయాలని అర్బన్ ఎమ్మెల్యే దాంపల సూర్యనారాయణ ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

# అత్యధిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం ఉన్న ఏకైక దేశం మనదే..

న్యూఢిల్లీ, జులై 30 :ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ వాటా 16 శాతమని, ప్రపంచంలో అత్యధిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం ఉన్న ఏకైక దేశంగా భారత్ ఉందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండస్ట్రీ నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ? ప్రపంచంలో అస్థిర పరిస్థితులు నెలకొన్నప్పటికీ ప్రపంచ దేశాలకు భారత్ ఆశాజ్యోతి అని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థిక వృద్ధి 8శాతంతో ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. తాము కోవిడ్ మహమ్మారిని అధిగమించి దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లామన్నారు.

3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ దిశగా పయనిస్తున్నామన్నారు. భారతదేశం రోజుకో కొత్త మైలురాయిని చేరుకుంటోందన్నారు. బడ్జెట్‌లో చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు దక్కాయన్నారు. గత 10 ఏళ్లలో భారతదేశ బడ్జెట్ కూడా 3 రెట్లు పెరిగి రూ.48 లక్షల కోట్లకు చేరుకుంది. 2004లో యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ ప్రభుత్వం తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు మూలధన వ్యయం రూ.90 వేల కోట్లు. తర్వాత అది 2 లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది. ఇప్పుడు 5 రెట్లు పెరిగి రూ.11 లక్షల కోట్లకు చేరుకుంది. పన్ను రేట్లు తగ్గించినప్పటికీ, మంత్రిత్వ శాఖలకు కేటాయించే నిధులు పెరిగాయన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం చేస్తున్న కృషి, చర్యలు అపూర్వమైనవని మోదీ అన్నారు. గత కాంగ్రెస్ హయాంతో పోలిస్తే రైల్వే బడ్జెట్ 8 రెట్లు, హైవే బడ్జెట్ 8 రెట్లు, వ్యవసాయ బడ్జెట్ 4 రెట్లు, రక్షణ బడ్జెట్ 2 రెట్లు పెరిగిందన్నారు. బీజేపీ పాలనలో 25కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి విముక్తి పొందారన్నారు. తాము నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, సులభమైన జీవనంపై దృష్టి పెడతామన్నారు. ప్రస్తుతం భారతదేశంలో 1.40 లక్షల స్టార్టప్‌లు ఉన్నాయన్నారు. ముద్ర పథకం కింద 8 కోట్ల మంది రుణాలు తీసుకుని వ్యాపారం ప్రారంభించారన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశం మనకు చాలా అవసరమన్నారు.

ఈ ప్రయాణంలో దేశం పురోగమిస్తూనే ఉందన్నారు. తాము పూర్తిగా అభివృద్ధి చెందిన భారతదేశంపై దృష్టి సారించామన్నారు. ఇందులో తమకు స్పష్టమైన లక్ష్యం, నిబద్ధత ఉందన్నారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు భారత్‌కు తరలివస్తున్నారన్నారు. ఇండస్ట్రీకి ఇదో సువర్ణావకాశమని, దీన్ని మిస్ చేయవద్దని ప్రధాని మోదీ అన్నారు.

# 2025-26 నాటికి ద్రవ్య లోటు కట్టడి : బడ్జెట్‌పై చర్చకు బదులిచ్చిన ఆర్థిక మంత్రి




న్యూఢిల్లీ, జులై 30 :2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సభలో మాట్లాడిన వారితో పాటు బడ్జెట్ పట్ల ఆసక్తి కనబరిచిన సభ్యులందరికీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్‌లో లోక్‌సభలో జరిగిన చర్చకు మంగళవారం ఆమె బదులిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలో ఈ ప్రభుత్వానికి వరుసగా మూడోసారి అధికారం కట్టబెట్టిన దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు.

ప్రజలు తమ ప్రభుత్వంపై పెట్టుకున్న విశ్వాసాన్ని నిలుపుకుంటామని, నిలకడైన వృద్ధి రేటుతో ప్రజలే కేంద్రంగా విధానాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా మనమంతా కలిసి పనిచేద్దామని నిర్మలా సీతారామన్ పిలుపు ఇచ్చారు. తాము ద్రవ్యలోటు కట్టడి లక్ష్యానికి అనుగుణంగా సాగుతున్నామని, 2025-26 నాటికి దాన్ని 4.5 శాతం దిగువకు తీసుకువస్తామని చెప్పారు.

బీజేపీయేతర పాలిత రాష్ట్రాలను బడ్జెట్‌లో కేంద్రం విస్మరించిందనే ఆరోపణలపై నిర్మలా సీతారామన్ స్పందించారు. బడ్జెట్ ప్రసంగంలో ఓ రాష్ట్రం పేరు ప్రస్తావించలేదంటే ఆ రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదని అర్థం కాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో విపక్షాలు తప్పుడు ప్రచారం సాగిస్తున్నాయని మండిపడ్డారు. గత ఏడాదితో పోలిస్తే ఏ రంగానికీ ప్రస్తుత బడ్జెట్‌లో తక్కువ కేటాయింపులు లేవని చెప్పారు. కొవిడ్ అనంతరం మన ఎకానమీ వేగంగా ఎదుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో దారుణం.. కదులుతున్న బస్సులో లైంగిక దాడి !

హైదరాబాద్, జులై 30 :హైదరాబాద్ లో కదులుతున్న బస్సులో దారుణం చోటుచేసుకుంది. నిర్మల్ నుంచి ప్రకాశం వెళ్తున్న ప్రైవేట్ బస్సులో ఓ మహిళపై అత్యాచారం చేశాడు డ్రైవర్. నోట్లో బట్ట కుక్కి అత్యాచారం చేశాడు. మేడ్చల్ సమీపంలో ఉండగా బాధిత మహిళ డైల్ 100 కు కాల్ చేసింది.

వెంటనే అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది చాకచక్యంతో ఓయూ పరిధిలో వేగంగా కదులుతున్న హరి కృష్ణ ట్రావెల్స్ బస్సును పట్టుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని బాధిత మహిళను కాపాడారు. కాగా దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మంగళవారం తెల్లవారుజామున 3 గంటల వరకు కొనసాగిన సభ


## – ఒకే రోజు 19 పద్దులపై చర్చ

హైదరాబాద్ జూలై 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : సోమవారం ఉదయం 10 గంటలకు శాసనసభ ప్రారంభం కాగా, మంగళవారం తెల్లవారుజామున 3 గంటల వరకు సభ కొనసాగిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కీలక సూచన చేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ అనుమతితో కేటీఆర్ ఈ సూచన చేశారు.ఒకే రోజు 19 పద్దులపై చర్చ జరిపి అప్రూవ్ చేసుకోవాలనే ఉద్దేశంతో మంగళవారం తెల్లవారుజామున 3 గంటల వరకు సభను నడిపారు. సుదీర్ఘ ప్రసంగాలు చేయొద్దన్న శాసనసభ వ్యవహారాల మంత్రి ప్రతిపాదనను అంగీకరిస్తున్నాము. కానీ ఈ సభలో 57 మంది కొత్త సభ్యులు ఉన్నారు.. వారందరూ మాట్లాడాలని అనుకుంటున్నారు. ఇలా రోజుకు 19 పద్దులపై చర్చ పెట్టకుండా.. రోజుకు 2 లేదా 3 పద్దులపైన చర్చ పెట్టాలని కోరుతున్నాం. రేపు ద్రవ్య వినిమయ బిల్లు పెడుతున్నారు. ఈ సమావేశాలు అయిపోయాయి. కానీ వచ్చే అసెంబ్లీ, బడ్జెట్ సమావేశాల్లో రోజుకు 19 పద్దులు పెట్టకుండా, 2 లేదా 3 పద్దులపై సావధానంగా చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలి. మంత్రులు కూడా సుదీర్ఘ వివరణ ఇచ్చే అవకాశం ఉంటుంది. వచ్చే సెషన్‌ను అవసరమైతే 20 రోజులు పెట్టాలి. మా వైపు నుంచి తప్పకుండా కో ఆపరేషన్ చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ పార్టీపై మంత్రి సీతక్క తీవ్ర విమర్శలు

హైదరాబాద్ జూలై 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బీఆర్ఎస్ పార్టీపై మంత్రి సీతక్క తీవ్ర విమర్శలు చేశారు. గత పదేళ్లు అధికారంలో ఉండి ఎస్టీలకు ఏం చేశారు? అని సీతక్క మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా సభలో మాట్లాడిన సీతక్క.. ఎస్టీలకు పోడు భూముల చట్టం ద్వారా 2006లో లబ్ది కలిగించామని చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉన్నా ఎస్టీలకు మీరేమీ చేయలేదని విమర్శించారు."మీ పదేళ్ల పాలనలో ఎంతమంది ఎస్టీలకు ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలి?. బీఆర్ఎస్ పాలనలో ఎస్టీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదు. నా తల్లిదండ్రులకు చట్ట ప్రకారంమే పోడు భూముల హక్కు వచ్చింది. అడవిని ఆధారంగా చేసుకుని బతికే కుటుంబాలు మావి" అని అన్నారు.

# విద్యుత్ కమిషన్‌కు కొత్త చైర్మన్ గా జస్టిస్ మదన్ బి లోకూర్



హైదాబాద్ జులై 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: విద్యుత్తు కొనుగోళ్లు, పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓ విచారణ కమిషన్ ను ఏర్పాటు చేసింది. కాగా దానిపై బిఆర్ఎస్ నాయకులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు, విద్యుత్ కమిషన్ చైర్మన్ జస్టిస్ నర్సింహా రెడ్డి స్థానంలో కొత్త చైర్మన్ ను నియమించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. విద్యుత్ కమిషన్ కు కొత్త చైర్మన్ గా జస్టిస్ మదన్ బి లోకూర్ ను నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో సుప్రీం కోర్టు న్యాయామూర్తిగా పనిచేసిన లోకూర్, 2011 లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వహించారు.

# పట్టాలు తప్పిన హౌరా –సీఎస్ఎంటీ ఎక్స్‌ప్రెస్..

## –ఇద్దరు మృతి, 150మందికి గాయాలు

జార్ఖండ్ జూలై 30 (ఎక్స్ ౹ప్రెస్ న్యూస్ );జార్ఖండ్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. చక్రధర్‌పూర్ సమీపంలో హౌరా–ఆూట ఎక్స్‌ప్రెస్ 18 కోచ్‌లు పట్టాలు తప్పడంతో ఇద్దరు వ్యక్తులు మరణించారు. ఈ ఘటనలో దాదాపు 150 మందికి పైగా ప్రయాణికులు గాయపడినట్లు తెలుస్తోంది.హౌరా నుంచి ముంబై వెళ్తున్న రైలు తెల్లవారుజామున 3:45 గంటలకు ఆగ్నేయ రైల్వే పరిధిలోని రాజ్‌ఖర్సావాన్, బడాబాంబో స్టేషన్ల మధ్య రైలు పట్టాలు తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు, రైల్వే అధికారులు, రెస్క్యూ టీమ్ ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.క్షతగాత్రులందరికీ ప్రాథమిక వైద్యం చేసిన రైల్వే సిబ్బంది.. మెరుగైన చికిత్స కోసం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు చెప్పారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అదుపులోకి తీసుకున్న మావోయిస్టులను వెంటనే విడుదల చేయాలి

కరీంనగర్, జులై 30 : తెలంగాణలోని పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అదుపులోకి తీసుకున్న ముగ్గురు మావోయిస్టులను వెంటనే విడుదల చేయాలని సీపీఐ(మావోయిస్టు) పార్టీ జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వరంగల్, పెద్దపల్లి డివిజన్ కమిటీ కార్యదర్శి పి వెంకటేష్ డిమాండ్ చేశారు.

ఈనెల 29న ఏటూరు నాగారం–మహదేవపూర్ దళంలోని నిరాయుధులైన జై సింగ్ , రమేష లను, 30న సుక్కి ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో పోలీసులు పట్టుకున్నారని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు. ఈ ముగ్గురిని కనబడకుండా దాచిపెట్టి చిత్ర హింసలకు గురిచేస్తూ వారిని ఎన్ కౌంటంపేరుతో చంపే ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు.

వారికి ఇలాంటి ప్రాణహాని తలపెట్టకుండా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన వారిని 24 గంటల్లో కోర్టుకు హాజరు పరచాలని, వారికి ఎలాంటి హాని జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక నాయకులే బాధ్యత వహించాలన్నారు. ఈ అరెస్టును ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలన్నారు.

# గోతిలో పడి బాలుడి మృతి.. మృతదేహంతో రోడ్డుపై రాస్తారోకో

భద్రాద్రి కొత్తగూడెం జులై 30 :, భద్రాద్రికొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం ఆర్లెపెంట గ్రామంలో తోలెం వరుణ్ (9) బాలుడు ప్రాథమిక పాఠశాల పక్కనున్న గోతిలో పడి మృతిచెందాడు.బాలుడి మృతికి ఉపాధ్యాయులే కారణమని గ్రామస్తులు ఉపాధ్యాయులను పాఠశాలలో బంధించి తాళాలు వేశారు. అనంతరం ఉపాధ్యాయుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బాలుడు మృతదేహంతో రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.

# 63కు పెరిగిన వాయనాడ్ మృతుల సంఖ్య

**–చాలా మంది శిథిలాల క్రింద .. మృతుల సంఖ్య పెరిగే అవకాశం**
**–తమిళనాడు సిఎం స్టాలిన్ రూ. 5 కోట్ల సాయం**


చెన్నై జూలై 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కేరళలోని వాయనాడ్ లో కొండచరియలు విరిగిపడ్డంతో తాజాగా మృతుల సంఖ్య 63కు పెరిగింది. దాదాపు 116 మంది గాయపడ్డారు. వాయనాడ్ కేరళ లోని కొండ ప్రాంతం. ఇప్పటికీ చాలా మంది శిథిలాల క్రింద ఉన్నట్లు సమాచారం. మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది.ఇదిలావుండగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె.స్టాలిన్ సిఎం జనరల్ రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 5 కోట్లను కేరళకు కేటాయించారు. అంతేకాకుండా కేరళకు తమిళనాడు నుంచి విపత్తు దళాలను, డాక్టర్లను, నర్సులను, ఇద్దరు ఐఏఎస్ అధికారులను రెస్క్యూ టీమ్ గా పంపారు. కేరళకు కావలసిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇదిలావుండగా 200 మంది భారతీయ సైనిక సిబ్బంది, 30 మంది నావీ ఈతగాళ్లు కూడా కేరళకు చేరారు. వారంతా రెస్క్యూ కార్యక్రమాలలో పాలుపంచుకుంటారు.

# చరిత్ర సృష్టించిన మహిళా షూటర్.. మనూ భాకర్‌పై ప్రశంసల వర్షం

పారిస్, జులై 30 :: భారత షూటర్ మనూ భాకర్ చరిత్ర సృష్టించింది. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు గెలిచిన తొలి భారతీయ క్రీడాకారిణిగా ఆమె రికార్డు క్రియేట్ చేసింది.

మనూ భాకర్ తొలుత మహిళల10మీటర్ల ఎయిర్ పిస్తోల్ ఈవెంట్‌లో, ఆ తర్వాత 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో కాంస్య పతకాలు గెలిచింది. గతంలో ఇండియా తరపున ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన అథ్లెట్లలో నార్మన్ ప్రిచార్డ్ ఉన్నారు.

1900 సంవత్సరంలో జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లోనే అతను ఆ రికార్డును అందుకున్నాడు. 200 మీటర్ల హర్డిల్స్, 200 మీటర్ల రేస్‌లో.. నార్మన్ ప్రిచార్డ్ సిల్వర్ పతకాలను గెలిచారు.




ఇప్పటి వరకు భారత్ తరపున రెండు ఒలింపిక్స్ పతకాలు సాధించిన వాళ్లలో ప్రిచార్డ్, సుశీల్ కుమార్, పీవీ సింధు, భాకర్ ఉన్నారు. వారిలో ప్రిచార్డ్, భాకర్ మాత్రం ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించారు. ఇక సుశీల్, సింధులు.. వేర్వేరు ఒలింపిక్స్‌లో పతకాలను కైవసం చేసుకున్నారు.

2008 బీజింగ్ ఒలింపిక్స్ లో రెజ్లర్ సుశీల్ కాంస్యం, 2012 లండన్ ఒలింపిక్స్‌లో రజత పతకాన్ని గెలుచుకున్నారు. ఇక హైదరాబాదీ షట్లర్ పీవీ సింధు.. 2016 రియో గేమ్స్‌లో సిల్వర్ మెడల్, ఆ తర్వాత టోక్యో 2020 గేమ్స్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నది.

నేటి కందం– నేటికీ అందం

ఘనముగ భువిలోని సహజ
వనరుల రక్షణము కొరకు ప్రాణము లొడ్డన్
మనమున వారందరి నీ
దినమున దలపోయుచుంటి దివ్యాత్ములుగన్

జూలై 31 ప్రపంచ రేంజర్ల (సహజ వనరుల రక్షకుల) దినం )



–రాధశ్రీ
సెల్:9494481210

# అతిసారానికి దివ్య ఔషధం ఓఆర్‌యస్ ద్రావణం !

( 29 జూలై 'ప్రపంచ ఓఆర్‌యస్ దినం' సందర్భంగా)

ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం ఐదేండ్ల లోపు వయసున్న పిల్లల మరణాలకు కారణమైన రెండవ అతి పెద్ద వ్యాధిగా 'అతిసారం లేదా నీళ్ల విరోచనాలు లేదా డయేరియా'ను గుర్తించారని తెలుస్తున్నది. పరిసరాల, వ్యక్తిగత అపరిశుభ్రతల వల్ల ప్రమాదకర అతిసార వ్యాధి సోకుతుంది. డయేరియాతో శరీర ద్రవాలు, లవణాలతో పాటు నీటి శాతం తగ్గుతూ, డీహైడ్రేషన్ (నిర్జలీకరణం) కలుగుతుంది. ఇలాంటి డీహైడ్రేషన్‌ను అశ్రద్ధ చేసినపుడు పిల్లల్లో ప్రాణాంతకంగా మారుతుంది. డీహైడ్రేషన్ లేదా అతిసార వ్యాధి తీవ్రతను గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏట 29 జూలై రోజున 'ప్రపంచ ఓఆర్‌యస్ (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్) దినం' పాటించుట జరుగుతున్నది.

అతిసార వ్యాధికి దివ్య ఔషధం:

అతిసార వ్యాధికి చవకైన ఔషధ విరుగుడుగా 'నోటి పునర్జలీకరణ ద్రావణం లేదా ఓఆర్‌యస్ (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్)'ను వాడడం మరువరాదు. ఓఆర్‌యస్ మిశ్రమంలో పిండి పదార్థాలు, ఉప్పు ప్రధాన సంఘటనాలుగా ఉంటాయి. ఇలాంటి ఓఆర్‌యస్ మిశ్రమాన్ని బాలలకు 'డీహైడ్రేషన్‌కు అమృతఔషధం'గా పరిగణిస్తారు. భారత్‌లో 3వ అతి పెద్ద వ్యాధిగా 13 శాతం పిల్లల మరణాలకు డయేరియా కారణమవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 1.7 బిలియన్ పిల్లలు డయేరియాతో బాధ పడడం, 5.25 లక్షల మరణాలు సంభవించడం గమనించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అతిసార సమస్య అతి తీవ్రంగా కనిపిస్తున్నది.

పిల్లల్లో డయేరియా సమస్య:

ఐదేండ్ల లేపు పిల్లలకు ప్రాణాంతకంగా మారుతున్న డయేరియా లేదా నీళ్ల విరోచనాలకు చక్కటి ఔషధంగా 'ఓఆర్‌యస్' ద్రావణం ఉపయోగపడుతుంది. శరీరంలోని సోడియం, క్లోరైడ్, పొటాషియం, బైకార్బొనేట్స్‌తో పాటు శరీర ద్రవాలు, ముఖ్యంగా నీటిని వాంతులు లేదా విరోచనాల రూపంలో కోల్పోయిన శరీరం వెంటనే ప్రమాదకరంగా మారుతుంది. ఈ అనారోగ్యాన్ని గమనించిన వెంటనే 'ఓఆర్‌యస్'ను నీటిలో కలిపి తరుచుగా తాగించడంతో అతిసారం నయమైపోతుంది. ఔషధ దుకాణాల్లో ఓఆర్‌యస్ ప్యాకెట్లు లభిస్తున్నప్పటికీ, ఇంట్లో ఉన్న టీ స్పూన్ చక్కర, చిటికెడు ఉప్పులను గ్లాసులోని 200 యంయల్ నీటిలో కరిగించి ఆ ద్రావణాన్ని తయారు చేసుకొని తాగించాలి. పెద్దలు ఓఆర్‌యస్ ద్రావణాన్ని నేరుగా తాగవచ్చు, కాని పిల్లలకు ఈ ద్రావణాన్ని చెమ్చాతో తాగించాలి. వాణిజ్య ఓఆర్‌యస్ మిశ్రమంలో ఉప్పు, ట్రైసోడియం సిట్రేట్, డీహైడ్రేట్, పొటాషియం క్లోరైడ్, షుగర్ ఉంటాయి.

నిర్లక్ష్యం ప్రాణాంతకం:

ఆరోగ్యవంతమైన మానవ శరీరం 24 గంటల్లో పలు లీటర్ల నీటిని గ్రహించడం, కోల్పోవడం జరుగుతుంది. సార్వత్రిక ద్రావణిగా శరీర భాగాలకు ఖనిజ లవణాలను, పోషకాలను సరఫరా చేయటంలో నీరు ప్రధాన భూమికను నిర్వహిస్తుందని మనకు తెలుసు. విరోచనాలు, వాంతులతో శరీరం నీటిని కోల్పోయినపుడు, నీటితో పాటు సోడియం, క్లోరైడ్, పొటాషియంలను కోల్పోయి, ప్రమాదకర పరిస్థితులకు దారి తీస్తుంది. చవకైన, నోటి ద్వారా అందించగల ఓఆర్‌యస్ ఔషధం డాక్టర్‌ను సంప్రదించకుండానే అందరూ ఎల్లవేళల వాడవచ్చు. ఓఆర్‌యస్ వాడిన క్షణాల్లోనే వ్యక్తికి ఉపశమనం కలుగుతుంది.

ప్రపంచ ఓఆర్‌యస్ దినం రోజున సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడం, తయారు చేసే విధానాన్ని చేసి చూపించడం, వాడే పద్ధతులను వివరించడం చేయాలి. డీహైడ్రేషన్ సమస్యకు ఓఆర్‌యస్ అమృతఔషధాన్ని బహుళ ప్రచారంలోకి తేవలసిన బాధ్యత విద్యావంతులు, వైద్య విభాగాల మీద ఉందని గమనించాలి.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సినారె జయంతి



హైదరాబాద్, జులై 30 :సోమవారం రోజున సిరిసిల్ల గాంధీ చౌక్ వద్ద జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతిని నిర్వహించారు.

ఆయన ఫోటోకు పూలాలంకరణ చేశారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఎలగొండ రవి మాట్లాడుతూ సినారె సాహితీ రచనలు ఎందరినో కదిలించాయనీ, ఆయన పేరున అవార్డులు అందిస్తున్నారనీ, మారసం సంచిక తీసుకొచ్చిందనీ, ఎం.పి గా సినారె కళా మందిరాలు సిరిసిల్ల, వేములవాడలో నిర్మించారనీ, అలాగే కవులు సాహితీ సమావేశాలు జరుపుకోవడానికి అధికారులు భవనం కెటాయించాలనీ, గ్రంథాలయంలో ఫోటో పెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు.

డా. సి. నారాయణరెడ్డి గారు మారుమూల హనుమాజిపేట గ్రామంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగారనీ తెలుగుభాషకు, సాహిత్యానికి ఎనలేని పేరు ప్రతిష్టలు తెచ్చారనీ రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందినవారు కావడం మనందరికీ గర్వకారణం అని దాశరథి కృష్ణమాచార్య పురస్కార గ్రహీత రా.సి.జి ర.సం గౌరవం సలహాదారులు జూకంటి జగన్నాథం అన్నారు.

డా. వాసరవేణి పరశురాం మాట్లాడుతూ సినారె కర్పూర వసంత రాయలు మొదలగు వందకు పైగా రచనలు చేశారనీ, 3500 సినిమా గీతాలను రాశారు నీ, ఆచార్యులుగా బోధించారనీ, పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులు గ్రహించారనీ సాహితీ ప్రపంచానికి వన్నె తెచ్చారనీ అన్నారు.

డా. జనపాల శంకరయ్య మాట్లాడుతూ సినారె జిల్లా ముద్దు బిడ్డ జ్ఞానపీఠ అవార్డు పొందిన ఘనులనీ, హనుమాజీపేటనుండి ప్రపంచస్థాయికి పాకిన అపార మేధావి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, దాశరథీ పురస్కార గ్రహీత జూకంటి జగన్నాథం, రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఎలగొండ రవి, ప్రధాన కార్యదర్శి డా.వాసరవేణి పరశురాం, సలహాదారులు డా. జనపాల శంకరయ్య, ఉపాధ్యక్షులు వెంగల లక్ష్మణ్, బూర దేవానందం, కోశాధికారి ఆడెపు లక్ష్మణ్, చిటికెన కిరణ్ కుమార్, యువకవులు అంకారపు రవి, గుండెల్లి వంశీ, దూడం గణేష్ మరియు గూడూరి బాలరాజు, కామారపు శ్రీనివాస్,వేముల మార్కండేయులు దొంత దేవదాన్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు నాణ్యతను కోల్ కంట్రోలర్ ఆర్గనైజే షన్ (సి.సి.ఓ) గ్రేడ్ చేస్తుంది

న్యూఢిల్లీ, జులై 30 :వివిధ గనుల నుండి వెలికితీసే బొగ్గు నాణ్యతను కోల్ కంట్రోలర్ ఆర్గనైజే షన్ (సి.సి.ఓ) గ్రేడ్ చేస్తుంది, అటువంటి ఫలితాలను సంబంధిత బొగ్గు కంపెనీలు గనుల వారీగా పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతాయి. ఈ గనుల నుండి బొగ్గు సరఫరా పొందే వ్యక్తిగత వినియోగదారులు, నమోదు చేయబడిన ఏజెన్సీల జాబితా నుండి ఒక స్వతంత్ర థర్డ్ పార్టీ శాంప్లింగ్ ఏజెన్సీ (టి.పి.ఎస్.ఎ)ని ఎంచుకుని, వారికి పంపిణీ చేయబడిన బొగ్గును వారి ద్వారా మరింత పరీక్షించుకునే వెసులుబాటు ఉంటుంది. టి.పి.ఎస్.ఎ.లు బొగ్గు నమూనాలను సేకరించి పరీక్షిస్తాయి, అలాగే వాటి ఫలితాలను విక్రేత, కొనుగోలు దారులు ఇరువురితో పంచుకుంటాయి. టి.పి.ఎస్.ఎ.ల ఫలితాలను వినియోగదారులు అలాగే విక్రేతలు కూడా సవాలు చేయవచ్చు. అలా సవాలు చేసిన సందర్భంలో, టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ (ఎన్.ఎ.బి.ఎల్) కోసం ప్రభుత్వ నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్‌కు రిఫెరల్ చేయబడుతుంది. రిఫరీ నమూనా ఫలితం విక్రేత, కొనుగో లుదారులు ఇరువురికీ అందుబాటులో ఉంచబడుతుంది.

నాణ్యతలో సమస్యకు సంబంధించి క్రింది చర్యలు తీసుకోబడుతాయి:

బొగ్గు వినియోగదారుల కోసం స్వతంత్ర టి.పి.ఎస్.ఎ.లు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ మరియు సి.ఐ.ఎల్ చేత నియమించబడుతాయి.

లోడింగ్ సమయంలో థర్డ్ పార్టీ ద్వారా నమూనా సేకరించు, విశ్లేషించు కార్యకలాపాలను నిర్వహించుటకు నియమించబడిన ఏజెన్సీల జాబితా నుండి ఒక టి.పి.ఎస్.ఎ. ను ఎంచుకోవడానికి బొగ్గు వినియోగదారులకు అవకాశం ఉంది.

బొగ్గు విశ్లేషణ తర్వాత టి.పి.ఎస్.ఎ.లు సమర్పించిన ఫలితాల ఆధారంగా తుది ఫలితాలు ఆమోదించబడతాయి. తదనుగుణంగా, డేటా సెంట్రలైజ్డ్ డేటాబేస్‌లో నిర్వహించబడుతోంది, ఇది తుది సెటిల్మెంట్ కోసం వినియోగదారుల ద్వారా కూడా పునరుద్ధరించబడుతుంది.

నమూనాలు సేకరించి విశ్లేషించుట కోసం వినియోగదారులు స్వతంత్ర థర్డ్ పార్టీని ఎంచుకోని సందర్భాల్లో, పంపిణీ చేయు వారి ద్వారా ప్రకటించబడిన బొగ్గు గ్రేడ్ పరిగణించబడుతుంది. కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ (సి.సి.ఓ.) ద్వారా ఈ గ్రేడ్ ధృవీకరించబడుతుంది.

ఈ విషయాన్ని లిఖితపూర్వక సమాధానంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ఈరోజు రాజ్యసభలో సమర్పించారు.

# అమృత్‌లో స్థానిక సంస్థల ప్రమేయం

న్యూఢిల్లీ, జులై 30 :అటల్ మిషన్ ఫర్ రెజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ (అమృత్) పథకం 2015, జూన్ 15వ తేదీన దేశవ్యాప్తంగా ఎంపిక చేయబడిన 500 నగరాలు, పట్టణాలలో ప్రారంభించబడింది. 2011 జనాభా లెక్కల ప్రకారం లక్ష లేదా అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన అన్ని పట్టణ స్థానిక సంస్థలు (యు.ఎల్.బి.లు), రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల (యు.టి.ల) రాజధానులైన ఇతర నగరాలు, హెరిటేజ్ సిటీ డెవలప్‌మెంట్ అండ్ ఆగ్మెంటేషన్ యోజన (హెచ్.ఆర్.ఐ.డి.ఎ.వై) పరిధిలోని అన్ని వారసత్వ నగరాలు, ప్రధాన నదీ తీరాల వెంట గల ప్రముఖ నగరాలు, కొండప్రాంతాలు గల రాష్ట్రాలు, ద్వీపాల నుండి, పర్యాటక ప్రాంతాల నుండి 10 నగరాల చొప్పున (ప్రతి రాష్ట్రం నుండి ఒకటి కంటే ఎక్కువ లేకుండా) అమృత్ పథకం కింద ఎంపిక చేయబడినవి. అమృత్ పథకంలో నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ, సెప్టేజీ నిర్వహణ, వరద నీటి ప్రవాహ వ్యవస్థ, పట్టణ రవాణా, హరిత ప్రదేశాలు / ఉద్యానవనాల అభివృద్ధి, సామర్థ్యం పెంపుదల మరియు సంస్కరణల అమలు భాగంగా ఉంటాయి.

అమృత్ పథకం కింద, రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలు (యు.టి.లు) ప్రాజెక్ట్‌ల ఎంపిక, అంచనా, ప్రతిపాదన, అమలు అధికారం కలిగి ఉంటాయి. రాష్ట్ర వార్షిక కార్యాచరణ ప్రణాళిక (ఎస్.ఎ.ఎ.పి) కోసం ప్రాథమిక ఆధారం అయిన సర్వీస్ లెవల్ ఇంప్రూవ్‌మెంట్ ప్లాన్స్ (ఎస్.ఎల్.ఐ.పి.లు) పట్టణ స్థానిక సంస్థల ద్వారా రూపొందించబడుతాయి.

రాష్ట్ర స్థాయిలో ఎస్.ఎ.ఎ.పి.లో ప్రతిపాదించిన ప్రాజెక్ట్‌లను ఆమోదించడానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలోని స్టేట్ హై పవర్డ్ స్టీరింగ్ కమిటీ (ఎస్.హెచ్.పి.ఎస్.సి)కి పట్టణాభివృద్ధి ఉ గృహనిర్మాణ శాఖ కార్యదర్శి నేతృత్వంలోని రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ (ఎస్.ఎల్.టి.సి) సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది. గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల శాఖ (ఎమ్.వో.హెచ్.యు.ఎ)లోని అపెక్స్ కమిటీ మిషన్ మార్గదర్శకాల పరిధిలో ఏర్పాటు చేయబడి, రాష్ట్రం సమర్పించిన ఎస్.ఎ.ఎ.పి. కోసం తరువాతి దశ ఆమోదం తెలుపుతుంది. ఈ ప్రాజెక్ట్‌లు రాష్ట్ర స్థాయిలో యు.ఎల్.బి.లు/పారాస్టేటల్ ఏజెన్సీల ద్వారా అమలు చేయబడతాయి.

గృహ నిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ తోఖాన్ సాహు ఈరోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ద్వారా ఈ సమాచారాన్ని అందించారు.

# కోచింగ్ సెంటర్లు, రాబడితో వృద్ధి చెందుతున్న పరిశ్రమలుగా మారాయి -శ్రీ జగదీప్ ధన్‌కర్

న్యూఢిల్లీ, జులై 30 :ఢిల్లీలోని ఓ కోచింగ్ సెంటర్‌లో యూపీఎస్సీ అభ్యర్థులు నీట మునిగి మృతి చెందిన ఘటన నేపథ్యంలో రాజ్యసభలో రూల్ 176 కింద స్వల్పకాలిక చర్చ జరిగింది. చర్చను అనుమతిస్తూ రాజ్యసభ ఛైర్మన్ శ్రీ జగదీప్ ధన్‌ఖర్ వ్యాఖ్యానిస్తూ, "దేశంలోని యువత డెమోగ్రాఫిక్ డివిడెండ్ ను పెంపొంది ంచాల్సిన అవసరం ఉందని అనుకుం టున్నాను. కోచింగ్ అనేది వాస్తవికంగా వాణిజ్యంగా మారిందని నేను కనుగొన్నాను." అని అన్నారు.

వార్తాపత్రికల్లో ప్రకటనల కోసం కోచింగ్ సెంటర్లు భారీగా ఖర్చు చేయడంపై శ్రీ ధన్‌ఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది విద్యార్థుల నుంచి భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేసి ఖర్చు చేస్తున్నారన్నారు. "కోచింగ్ లు అధిక రాబడితో వృద్ధి చెందుతున్న పరిశ్రమలుగా మారాయని అన్నారు. వార్తాపత్రికల్లో ముందు వచ్చే మొదటి, రెండవ పేజీల్లో ప్రకటనలే వస్తున్నా యన్నారు. కోచింగ్ సెంటర్లు ప్రకటనలపై చేసే ఖర్చులో ప్రతీ పైసా విద్యార్థుల నుంచే వస్తోందని అన్నారు. వీటికోసం తయారవుతున్న ప్రతీ భవనం విద్యార్థుల డబ్బు నుంచే వస్తోందని అన్నారు.కోచింగ్ సంస్కృతి కారణంగా దేశంలో ఏర్పాటు చేసిన సెంటర్లు గ్యాస్ చాంబర్లకు ఏమాత్రం తీసిపోని విధంగా ఉంటాయని రాజ్యసభ చైర్మన్ పేర్కొన్నారు. దేశంలో అవకాశాలు విస్తరిస్తున్న కొద్దీ ఈ ఇరుకైన కోచింగ్ సెంటర్లు సమస్యాత్మ కంగా మారుతున్నాయి. ఈ సెంటర్లు గ్యాస్ చాంబర్‌కు ఏమాత్రం తీసిపోకుండా ఉంటున్నాయి అని ఆయన అన్నారు. దేశంలో ఉన్న ఇతర ఉపాధి, నైపుణ్య అవకాశాలపై యువతకు అవగాహన కల్పించాలని ఆయన సభ్యులను కోరారు.వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్లను చైర్మన్ తన చాంబర్ లో చర్చకు పిలవగా, వారు దానిని బహిష్కరించడం పట్ల విచారం వ్యక్తం చేసిన ధన్‌ఖర్.. 'నా ఆవేదనను పంచుకుంటాను, నా బాధను పంచుకుంటాను. రాజ్యసభ సభాపతి, తన ఛాంబర్ లో ఒక సమావేశానికి గౌరవ సభ్యులను అభ్యర్థించినప్పుడు, ఈ తిరస్కరణ సమంజసనీయమైనది మాత్రమే కాదు, పార్లమెంటరీ మర్యాదను నీరుగార్చడమే. ఫ్లోర్ లీడర్లు చాంబర్ లో చైర్మన్ ను బహిష్కరించాలని కోరడం కచ్చితంగా సరైన పద్ధతి కాదన్నారు.

ఢిల్లీలోని కోచింగ్ సెంటర్ లో యూపీఎస్సీ అభ్యర్థుల మృతిపై చర్చించాలని రాజ్యసభ సభ్యులు సుధాంశు త్రివేది, స్వాతి మలివాల్ రూల్ 267 కింద నోటీసు ఇచ్చారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కిరణ్ రిజిజు ఈ విషయాన్ని అత్యవసరమని పేర్కొంటూ రూల్ 267 కింద చర్చించడానికి సిద్ధంగా ఉన్నందున రూల్ 176 కింద స్వల్పకాలిక చర్చకు చైర్మన్ అనుమతించారు. అయితే రాజ్యసభ ప్రతిపక్ష నేత (ఎల్ఓపీ) శ్రీ మల్లికార్జున ఖర్గే, ఇతర ప్రతిపక్ష పార్టీలు రూల్ 267 కింద చర్చించడానికి విభేదించారు. ప్రధాన పార్టీలు అంగీకరిస్తే, సభ ఏకాభిప్రాయంతో మాత్రమే రూల్ 267 కింద ఏదైనా చర్చిస్తామని చైర్మన్ స్పష్టం చేశారు.

# కీలకమైన ఖనిజాల అన్వేషణ కోసం వ్యూహాత్మక మైనింగ్ కార్యక్రమం

న్యూఢిల్లీ, జులై 30 :దేశంలో కీలకమైన ఖనిజాల(క్రిటికల్ మినరల్స్) అన్వేషణ, తవ్వకాన్ని ప్రోత్సహిం చేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది.

24 కీలకమైన, వ్యూహాత్మక ఖనిజాలకు సంబంధించి బ్లాకులను వేలం వేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి కల్పించేందుకు 1957 గనులు,ఖనిజాల(అభివృద్ధి, నియంత్రణ) చట్టాన్ని సవరించారు. ఇప్పటివరకు 14 బ్లాకులను విజయవంతంగా వేలం వేశారు. కీలకమైన, లోతైన ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడానికి.. 29 కీలకమైన, లోతైన ఖనిజాలకు సంబంధించి అన్వేషణ లైసెన్స్( ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్) అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టారు. ఖనిజాలకు సంబంధించి ప్రాథమిక సర్వే, అన్వేషణకు సంబంధించి అధ్యయనం తదితర కార్యకలాపాలను చేపట్టడానికి ఈ లైసెన్స్ అనుమతిస్తుంది.

అన్వేషణలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు గనుల మంత్రిత్వ శాఖ 22 ప్రైవేటు అన్వేషణ ఏజెన్సీలను (ఎన్‌పీఈఏ)నోటిఫై చేసింది. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్(ఎన్ఎంఈటీ) నిధులతో ఈ సంస్థలు అన్వేషణ ప్రాజెక్టులను చేపడుతున్నాయి.

2015, 2021, 2023లలో ఎంఎండీఆర్ చట్టం 1957లో సవరణల ద్వారా భారత ప్రభుత్వం వివిధ విధాన సంస్కరణలను ప్రవేశపెట్టింది. మరింత పారదర్శకత కోసం వేలం ద్వారా ఖనిజలకు సంబంధించిన అనుమతులు,గ్రాంట్‌ల మంజూరు.. మైనింగ్ సంబంధిత కార్యకలాపాలతో ప్రభావితమైన వ్యక్తులు, ప్రాంతాల ప్రయోజనాలు కోసం పనిచేసే లక్ష్యంతో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు.. అన్వేషణకు ఊతమిచ్చేందుకు ఎన్ఎంఈటీ (నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్) ఏర్పాటు.. వార్షిక ఉత్పత్తిలో 50 శాతం వరకు విక్రయించేందుకు వీలు కల్పించటం ద్వారా క్యాప్టివ్, వాణిజ్య గనుల మధ్య వ్యత్యాసాన్ని తొలగించడం 24 కీలకమైన ఖనిజాల గనుల లీజు, కాంపోజిట్ లైసెన్స్ కోసం ప్రత్యేకంగా వేలం నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం.. ఖనిజ అన్వేషణలో ప్రైవేట్ భాగస్వామ్యం కోసం ఎన్‌పీఈఏల(నోటిఫైడ్ ప్రైవేట్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీలు) గుర్తింపు, 29 కీలకమైన(క్రిటికల్ మినరల్స్), లోతైన ఖనిజాల విషయంలో అన్వేషణ లైసెన్స్ అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టటం వంటివి ఈ సవరణల్లో ముఖ్యమైనవి.

ఈ సంస్కరణలన్నీ గనుల తవ్వకం రంగంలో పెట్టుబడులను పెంచడంతో పాటు ఉపాధి అవకాశాలను పెంపొందించనున్నాయి.

పైనేలను తొలగించడం, ఉపయోగించడం.. భూ ప్రకంపనల విషయంలో జాగ్రత్తలు..గాలి, శబ్ద కాలుష్య నివారణ, నియంత్రణ... విషపూరిత ద్రవం విడుదల చేయకుండా జాగ్రత్తలు, వృక్షజాల పునరుద్ధరణ వంటి పర్యావరణ అంశాలను 2017 ఖనిజ సంరక్షణ, అభివృద్ధి నిబంధనల్లోని 'అధ్యయనం 5: సుస్థిర మైనింగ్' తెలుపుతుంది. పర్యావరణ పరిరక్షణ చట్టం, అటవీ పరిరక్షణ చట్టం, కాలుష్య నియంత్రణ మండలి, కేంద్ర భూగర్భ జల ప్రాధికార సంస్థ మార్గదర్శకాలు తదితర నిబంధనలను ప్రతి లీజుదారుడు పాటించాలి. అదేవిధంగా, గనులలో పనిచేసే వ్యక్తుల వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యానికి సంబంధించి 1952 గనుల చట్టం, దీనిప్రకారం వచ్చిన నియమ నిబంధనలు తెలుపుతున్నాయి. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ(డీజీఎంఎస్) ద్వారా కార్మిక రక్షణ ప్రామాణికతలకు సంబంధించి నిబంధనలు అమలు అవుతునాయి. ఈ మేరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు

## శ్రీశైలంలో అయిదు గేట్లు ఎత్తివేత ..

అమరావతి, జులై 30 : శ్రీశైలం డ్యామ్ లో నిన్న మూడు గేట్లు ఎత్తిన అధికారులు నేడు మరో రెండు గేట్లను తెరిచారు.. మొత్తం అయిదు గేట్లను 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటి విడుదల చేస్తున్నారు.. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం ఇన్ ఫ్లో 4,42,441 క్యూసెక్కులు.. ఔట్ ఫ్లో 1,95,457 క్యూసెక్కులుగా ఉంది.. పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 882.50 అడుగులకు చేరింది.

# ఇక ట్రాఫిక్‌పై ఫోకస్.. ఎస్పీ సుబ్బరాయుడు సీరియస్

-డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కఠినంగా వ్యవహరిస్తాం.
-అడ్డదిడ్డ గా పార్కింగ్ సహించం .
-పుట్ పాత్ ను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు.
-ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అందరూ సహకరించాలి.
-జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు వెల్లడి

తిరుపతి, జులై 30 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతిలో ట్రాఫిక్ క్రమబద్దీకరణపై జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఫోకస్ పెట్టారు. అడ్డగోలు పార్కింగ్, పుట్పాత్ల ఆక్రమణపై సీరియస్ అయ్యారు. తిరుపతి నగరంలోని పూర్ణకుంభం, సెంట్రల్ పార్కు సహా




పలు ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్లను అకస్మికంగా తనిఖీ చేశారు. ట్రాఫిక్ పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడుతూ ప్రజలు ఎవ్వరూ రోడ్లపై రాంగ్ పార్కింగ్ చేయకూడదని, నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు.

ప్రతి ఒక్క వాహనదారులు వన్ వేలో రోడ్లలో ఎదురు వెళ్లకూడదని, సిగ్నల్ వద్ద సహనం పాటించి గ్రీన్ సిగ్నల్ పడినప్పుడే రోడ్డును దాటాలని వివరించారు.

సిగ్నల్ జంప్ చేసి వేరే పక్క గ్రీన్ సిగ్నల్ లోని వాహనాదారులకు ఇబ్బంది కలిగించ వద్దన్నారు. షాపులు ఎదుట గజిబిజిగా రోడ్డుకు అడ్డంగా పార్కింగ్ చేస్తే షాపుల యజమానులకు కూడా నోటీసులు ఇచ్చి, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ వ్యాపారం చేసుకోవాలని . ఎవరైనా ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

# గంజాయిపై ఉక్కుపాదం.. 46 కేజీల గంజాయి స్వాధీనం, 17మంది అరెస్టు..




అమరావతి, జులై 30 :గంజాయితో పాటు మాదకద్రవ్యాలు అక్రమ రవాణా వినియోగం సరఫరా విక్రయాలు చేస్తున్న వారినీ యాంటీనార్కోటెక్ సెల్ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిపిన పలు సోదాలు, దాడుల్లో 46 కేజీల గంజాయితో పాటు 17 మందిని అరెస్టు చేశారు. వివరాలను సీపీ రాజశేఖర్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? పోలీస్ కమిషనరేట్ పరిదిలో సిటి టాస్క్ ఫోర్సు, లా అండ్ ఆర్డర్ పోలీసులు గంజాయి రవాణా, విక్రయం, కొనుగోలు, సరఫరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం, గతంలో పలు అక్రమ మాదకద్రవ్యాల కేసుల్లో అరెస్ట్ కాకుండా తప్పించుకుని తిరుగుతున్న వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యాంటీ నార్కోటిక్ సెల్ ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు ఈ ప్రత్యేక బృందాలు గంజాయి విక్రయించే, తరలించే వారిపై 28 కేసులు నమోదు చేసి 77మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 185 కె.జి.ల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో యాంటి నార్కోటిక్ సెల్ లా అండ్ ఆర్డర్ బృందాలకు రాబడిన పక్కా సమాచారం మేరకు నగరంలోని వివిధ ప్రదేశాల్లో అనుమానంగా తిరుగుతున్న 17మందిని అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి సుమారు 46 కేజీల గంజాయిని స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేశామన్నారు.

విజయవాడ సిటీ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో వీరిపై అనేక కేసులు ఉన్నట్లు తెలిపారు. వీరందరూ వేరు వేరు మార్గాల ద్వారా గంజాయికి అలవాటు పడి, సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయిని అక్రమంగా కొనుగోలు చేసి వాటిని విజయవాడలోని పలు ప్రాంతాలలోని యువకులకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారనీ చెప్పారు. వీరిలో గంజాయి సరఫరా చేయడంలో కీలక వ్యక్తులు అయిన విశాఖపట్నం కొయ్యూరు మండలం డౌనూరు గ్రామానికి చెందిన పోలేజి సాయి, విశాఖపట్నం కొయ్యూరు గుమ్మడి వారిపాలెంకు చెందిన కాకాని దేవరాజు లు సులభంగా డబ్బులు సంపాదించాలానే ఉద్దేశంతో విశాఖపట్నం ఏజెన్సీ గ్రామాలలోని కొందరు గిరిజనుల వద్ద నుండి గంజాయిని తక్కువ డబ్బులాకు సేకరించి వాటిని అధిక డబ్బులకు విజయవాడ తదితర ప్రాంతాల వారికి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారనీ తెలిపారు. ఈ కేసులలో నిందితులైన మరికొందరు పరారిలో ఉన్నారనీ వీరి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేస్తున్నట్లు చెప్పారు.

# గనుల తవ్వకం రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్'

న్యూఢిల్లీ, జులై 30 :ఖనిజ ఉత్పత్తిని పెంచడం ద్వారా మొత్తం ఖనిజ వినియోగంలో దేశీయ గనుల తవ్వకం వాటాను పెంచడానికి, గనుల తవ్వకం రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్'ను సాధించటానికి గనుల మంత్రిత్వ శాఖ వివిధ చర్యలు చేపట్టింది.

ఖనిజ ఉత్పత్తిని పెంచడం, గడువు ప్రకారం గనుల్లో కార్యకలాపాలు ప్రారంభించటం.. గనుల తవ్వకం రంగంలో ఉపాధి, పెట్టుబడులను పెంచటం..ఖనిజ వనరుల అన్వేషణ, వేలాన్ని వేగవంతం చేయటం అనే లక్ష్యాలతో గనులు, ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ) చట్టానికి(ఎంఎండీఆర్ చట్టం, 1957) సవరణలు చేశారు. ఇవి 28.03.2021 నుంచి అమల్లోకి వచ్చాయి. గనుల వేలంలో అంతిమ వినియోగ పరిమితులను తొలగించడం, అనుసంధానంగా ఉన్న విద్యుత్ కేంద్రం అవసరాన్ని తీర్చిన తరువాత వార్షిక ఉత్పత్తి మొత్తంలో 50% వరకు విక్రయించడానికి క్యాప్టివ్ గనులను అనుమతించడం, ఖనిజ రాయితీల బదిలీపై ఆంక్షలను తొలగించడం వంటి కొన్ని కీలక సవరణలు ఇందులో ఉన్నాయి.

హైటెక్ ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్స్, రవాణా, రక్షణతో సహా అనేక రంగాల పురోగతికి అవసరమైన కీలకమైన, లోతులో దొరికే ఖనిజాల అన్వేషణ, ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో ఎంఎండీఆర్ సవరణ చట్టం, 2023 ద్వారా ఎంఎండీఆర్ చట్టం, 1957ను మరింత సవరించారు. ఈ సవరణలు 17.08.2023 నుండి అమలులోకి వచ్చాయి.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగా 2015లో వేలం విధానాన్ని ప్రవేశపెట్టినప్పటి నుంచి దేశంలో మొత్తం 385 ఖనిజ క్షేత్రాలను వేలం వేశారు. వీటిలో 50 గనుల్లో ఇప్పటికే ఉత్పత్తి జరుగుతోంది.

ఈ సవరణలు కీలక ఖనిజాల ఉత్పత్తిని పెంచడంలో కీలక పాత్ర పోషించాయి. ఉదాహరణకు.. 2014-15లో 12.9 కోట్ల టన్నులుగా ఉన్న ఇనుప ఖనిజం ఉత్పత్తి 2022-23 నాటికి 25.8 కోట్ల టన్నులకు, సున్నపురాయి ఉత్పత్తి 2014-15లో 29.5 కోట్ల టన్నుల నుంచి 2022-23 నాటికి 40.6 కోట్ల టన్నులకు పెరిగింది .

గనుల తవ్వకం ఉ క్వారీయింగ్ రంగ స్థూల విలువ జోడింపు (జీవీఏ) దేశ జీడీపీలో 2 శాతం ఉంది. విలువ పరంగా చూసినట్లయితే ఈ రంగ వాటా 2014-15లో రూ. 2,90,411 కోట్ల నుంచి 2022-23లో రూ. 3,18,302 కోట్లకు పెరిగింది. ఈ మేరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

# వనస్థలిపురంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగిపై లైంగిక దాడి..

హైదరాబాద్, జులై 30 :వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధి యశోద్రా నగర్ లోని బొమ్మరిల్లు గ్రాండ్ హోటల్ రూంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగి(25)పై ఇద్దరు యువకులు అత్యాచారం చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. హయత్ నగర్ లెక్చరర్స్ కాలనీకి చెందిన యువతి చిన్ననాటి స్నేహితుడు గౌతంరెడ్డి మరో స్నేహితుడితో కలిసి సోమవారం సాయంత్రం బాధితురాలు సాగర్ రింగ్ రోడ్డు సమీపంలోని ఓంకార్ నగర్ లో ఉన్న బొమ్మరిల్లు గ్రాండ్ హోటల్ లో పార్టీ చేసుకునేందుకు రూంను అద్దెకు తీసుకున్నారు.

హోటల్లోని బార్ లో ఇద్దరు మద్యం సేవించి హోటల్లో ఉన్న రూమ్ కి వెళ్ళారు. అప్పటికే బాధితురాలు మత్తులో ఉండటంతో స్పృహ వచ్చిన వెంటనే చిన్ననాటి స్నేహితుడు గౌతమ్ రెడ్డితో పాటు మరో వ్యక్తి రూమ్ లో ఉండగా బాధితురాలు కేకలు వేసింది. దీంతో హోటల్ సిబ్బంది రూమ్ కు వెళ్లడంతో రూమ్ లోకి వెళ్ళి చూసే సరికి అప్పటికే ఆ ఇద్దరు పరారయ్యారు. బాధితురాలు రక్తం మడుగులో ఉ ఒడడంతో వారు ఇచ్చిన ఐడి ప్రూఫ్ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు హోటల్ సిబ్బంది సమాచారం అందించారు. హోటల్ సిబ్బంది బాధితురాలిని స్థానికంగా ఉన్న హాస్పిటల్ కి తరలించి వైద్యం అందిస్తున్నారు. పోలీసులకు సమాచారం అందించడతో వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. గౌతమ్ రెడ్డి, అతని స్నేహితుడు పరారీలో ఉన్నట్లు సమాచారం.

# రివర్స్ ఆకర్ష్... తిరిగి బిఆర్ఎస్‌లోకి గద్వాల్ ఎమ్మెల్యే ..

**-ఇటీవలే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి జంప్**
**-నేటి కెటిఆర్ తో అసెంబ్లీలో భేటి**
**-హస్తం పార్టీలో కనీస మర్యాద, గౌరవం లేదంటూ వెల్లడి**
**-బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానన్న బండ్ల కృష్ణమోహన్**

హైదరాబాద్, జులై 30 :ఇప్పటి వరకు బిఆర్ఎస్ నుంచి ఒకరు హస్తం తీర్థం పుచ్చుకుంటున్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీకి ఒక ఎమ్మెల్యే ఝలక్ ఇచ్చారు.. గద్వాల్ నుంచి బిఆర్ఎస్ నుంచి గెలుపొందిన బండ్ల



కృష్ణమోహన్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు.. అయితే ఆయన ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు.. బిఆర్ఎస్ పార్టీలోనే తన ప్రస్థానం కొనసాగించాలని నిర్ణయించుకున్నారు.. ఈ మేరకు నేటి ఉదయం అసెంబ్లీ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను బండ్ల కలిసి, ఇకపై తాను బీఆర్ఎస్ పార్టీ లోనే కొనసాగుతానని తన మనసులోని మాటను చెప్పారు..

కాంగ్రెస్ పార్టీలో ఇమడలేక పోతున్నానని కాంగ్రెస్ పార్టీలో కనీసం మర్యాద లేదని, గుర్తింపు లేదని, అవమానానికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కెటిఆర్ తిరిగి తమ పార్టీలోకి వస్తే సాదరపూర్వకంగా స్వాగతం పలుకుతామని బండ్లకు భరోసా ఇచ్చారు.. అలాగే ఇది ప్రారంభమని, తమ పార్టీ వీడిన మరికొందరు కూడా తిరిగి తమ మాతృపార్టీలోకి వస్తారని కెటిఆర్ చెప్పారు.

# అనంత పద్మనాభస్వామి వారిని దర్శించుకున్న చాగంటి కోటేశ్వరరావు



హైదరాబాద్, జులై 30 : వికారాబాద్ జిల్లా అనంతగిరి శ్రీ అనంత పద్మనాభ స్వామి వారిని ఈరోజు ఉదయం ప్రముఖ పురాణ ప్రవక్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో చాగంటికి స్వాగతం పలికి స్వామి వారి దర్శనం కల్పించారు.

స్వామి స్థల పురాణం, ఆలయ విశిష్టత గురించి అర్చకులు వివరించారు. ఇంత మహత్యం గల ఆలయ దర్శన భాగ్యం కలగడం చాలా సంతోషంగా ఉందని చాగంటి పేర్కొన్నారు.

ఇంతటి ఆలయ చరిత్ర గురించి తన పురాణ.. ప్రవచనాల ద్వారా అనంతగిరి ఆలయం గురించి భక్తులకు వివరిస్తానని చాగంటి తెలిపారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఎన్.పద్మనాభం చాగంటికి స్వామి వారి శేషవస్త్రం, స్వామి వారి చిత్రపటం ద్వారా సన్మానించారని ఆలయ ఈఓ టి.నరేందర్ తెలిపారు.

# విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించిన మహిళ పై హైకోర్టు ఆగ్రహం

బెంగళూరు జూలై 30 (ఎక్స ప్రెస్ న్యూ స్: : భర్త నుంచి విడాకులు కోరుతూ కోర్టకెక్కిన మహిళ పిటిషన్‌ను చూసిన న్యాయమూర్తి తొలుత ఆశ్చర్యపోయారు. ఆపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకకు చెందిన 32 ఏళ్ల మహిళ భర్త నుంచి విడాకులు కోరుతూ హైకోర్టును ఆశ్రయించింది.విచారణ సందర్భంగా ఆమె భర్త వినిపించిన వాదనలు విని న్యాయమూర్తి ఆశ్చర్యపోయారు. తాను ఆమెకు ఏడో భర్తనని, శ్రీమంతులను చూసి పెళ్లి చేసుకోవడం.. ఆపై ఏదో ఒక సాకు చెప్పి విడాకులు తీసుకోవడం చేస్తోందని వివరించారు. దాంతో ఆమె మోసం బయటపడింది. గత ఆరేళ్లలో ఆమె ఆరుగురిని పెళ్లాడింది. ఆరు నెలల తర్వాత అత్తింటి వారిపైనా, భర్తపైనా గృహహింస కేసులు పెట్టేది. రాజీ కోసం పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసేది. దీంతో వారు గత్యంతరం లేక అడిగినంత ఇచ్చి బతుకు జీవుడా అని తప్పుకునేవారు. ఇలా ఇప్పటికే ఆరుగురికి విడాకులిచ్చింది.తాజాగా, ఏడో భర్తపైనా కోర్టుకెక్కగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి మహిళపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ భర్తతోనూ ఎక్కువ రోజులు కలిసి ఉండకపోవడమంటే అందులో మీ తప్పే కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా కేసు తదుపరి విచారణను ఆగస్టు 21కి వాయిదా వేశారు.

# కాలుష్యం నుండి కాపాడండి.. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

నల్గొండ, జులై 30 : భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో అనేక ఫార్మా, రసాయన పరిశ్రమల ద్వారా నిరంతర కాలుష్యం జరుగుతుందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం పార్లమెంట్ సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ పరిధిలో 15 రసాయన ఎ ిరి ( శ ి వ ు ల ు వాయువులను,రసాయనకారకలను విడుదల చేస్తున్నాయని, వాటి వలన భూగర్భ జలాలు, వాయువు భూమి క ి ల ు షి త ి ం అవుతున్నతుందన్నారు. పర్యావరణ మంత్రిత్వ శాఖ సూత్రీకరణ పరిశ్రమలను కాలుష్య రహిత వర్గంగా ఉంచిందని, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులకు కేంద్ర ప్రభుత్వం శిక్షా చర్యలను వదిలివేసిందని, కార్పొరేట్ల యాజమాన్యంలో ఉండడంతో చర్యలకు వెనుకాడుతున్నారని చెప్పారు.

బోర్డులు చర్య తీసుకోకపోతే పర్యావరణాన్ని ఎవరు కాపాడుతారని, కేంద్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషించడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం సిపిసిబి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి, హైదరాబాద్), చౌటప్పుల్, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన పోచంపల్లి మండలాలలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నా

# గిరిజన మహిళల సౌకర్యం కోసం గర్భిణి వసతి గృహాలు : చంద్రబాబు

అమరావతి, జులై 30 : రాష్ట్రంలో గిరిజన గర్భిణిలు ఇబ్బందులు పడకుండా వసతి గృహాలను ఏర్పాటు చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంగళవారం అమరావతిలోని సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖపై సమీక్ష నిర్వహించారు. టీడీపీ (ఆఖ) హయాంలో చేపట్టిన గిరజన పథకాలను వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత నిర్వీర్యం చేశారని మండిపడ్డారు .ఎన్టీఆర్ విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్ సీస్ విద్యానిదిబెస్ట్ అవైలబుల్ స్కూళ్ల పథకాలను పట్టించుకోలేదని ఆరోపించారు. గిరిజన ప్రాంతాల్లో రానున్న రోజుల్లో డోలీ మోతలు కనిపించకూడదని, ట్రైకార్, జీసీసీ, ఐటీడీఏలను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతాలకు మౌలిక వసతులు కల్పించడం ద్వారా ఫీడర్ అంబులెన్స్‌లను తిరిగి ప్రవేశ పెట్టాలని సూచించారు.

# విదేశీయుల సురక్షిత ప్రయాణం

న్యూఢిల్లీ, జులై 30 :పర్యాటకుల భద్రత, రక్షణ అనేది ప్రాథమికంగా రాష్ట్ర ప్రభుత్వం కింద ఉన్న అంశమైనప్పటికీ, కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా టూరిజం పోలీసులను ఏర్పాటు చేయడానికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు/ కేంద్రపాలిత ప్రాంతాలతో నిరంతరం ఈ విషయాన్ని వారి వద్దకు తీసుకువెళు తోంది. పర్యాటక మంత్రిత్వ శాఖ కృషితో, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, గోవా, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, మధ్యప్రదేశ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, సిక్కిం, ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు/ కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనలు వివిధ రూపాల్లో పర్యాటక పోలీసులను మోహరించాయి.

పర్యాటకుల ప్రయాణాన్ని సాఫీగా, సురక్షితంగా సాగించాలనే ప్రయత్నాలలో భాగంగా, మంత్రిత్వ శాఖ దేశ, విదేశాలకు చెందిన పర్యాటకులకు వారి ప్రయాణాలకు సంబంధించిన సమాచార సేవలను అందించడానికి 10 అంతర్జాతీయ భాషలు (జర్మన్, ఫ్రెంచ్, స్పానిష్, ఇటాలియన్, పోర్చుగీస్, రష్యన్, చైనీస్, జపనీస్, కొరియన్, అరబిక్), హిందీ, ఇంగ్లీష్ తో సహా 12 భాషలలో టోల్ ఫ్రీ నంబర్ 1800111363 లేదా 1363 సంక్షిప్త కోడ్ ద్వారా నిరంతర హెల్ప్ లైన్ సెంటర్ ను ఏర్పాటు చేసింది. భారతదేశంలో ప్రయాణిస్తూ ఆపదలో ఉన్న పర్యాటకులకు తగిన మార్గదర్శకత్వం అందించడం కోసం ఈ హెల్ప్ లైన్ ఉపయోగపడుతుంది.

పర్యాటక మంత్రిత్వ శాఖ ప్రస్తుతం నిర్వహణలో ఉన్న హోటళ్లను స్టార్ రేటింగ్ సిస్టమ్ కింద వర్గీకరిస్తుంది. మంత్రిత్వ శాఖ హోటల్ ప్రాజెక్టులను స్వచ్ఛంద పథక వర్గీకరణ లేదా హోటళ్ల ఆమోదం లేదా హోటల్ ప్రాజెక్టుల ఆధారంగా ఆమోదం తెలుపుతుంది. మంత్రిత్వ శాఖ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం, అగ్నిమాపక శాఖ, పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ నుండి నిరభ్యంతర ధృవీకరణ పత్రాలు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుండి సమ్మతి సర్టిఫికేట్, సిఆర్జెడ్ క్లియరెన్స్ (వర్తించే చోట), మురుగునీటి శుద్ధి కర్మాగారం మొదలైన వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకొని హోటళ్లను వర్గీకరిస్తారు.

కేంద్ర పర్యటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ కార్యక్రమం 'ప్రసాద్' తీర్థయాత్ర పునరుజ్జీవనం, ఆధ్యాత్మిక విస్తరణ డ్రైవ్) కింద, కేదార్నాథ్ ధామ్ సమగ్ర అభివృద్ధికి మద్దతు ఇచ్చింది.

బద్రీనాథ్ జీ ధామ్ లో తీర్థయాత్ర సౌకర్యాల కల్పనకు మౌలిక సదుపాయాల అభివృద్ధికి, గంగోత్రి, యమునోత్రి ధామ్ లలో తీర్థయాత్రా మౌలిక సదుపాయాల పెంపునకు మంత్రిత్వ శాఖ నిధులు సమకూర్చింది.

పర్యాటక మంత్రిత్వ శాఖ భారత దేశంలో ఉన్న పర్యాటక గమ్యస్థానాలను, ఉత్పత్తులను దేశంలోనే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తుంది. వివిధ సమావేశాలు, సోషల్ మీడియా సహా వివిధ కార్యక్రమాల ద్వారా ప్రచారం నిర్వహిస్తారు.

దేఖో అప్నా దేశ్ (డీఏడీ), భారత్ పర్వ్, ఇంటర్నేషనల్ టూరిజం మార్ట్ (ఐటీఎం), ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ వంటి కార్యక్రమాలను మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది.

వీటితో పాటు, ఉత్తరాఖండ్ ప్రభుత్వ పర్యాటక శాఖ, వైద్య, పోలీసు, విపత్తు నిర్వహణ సంబంధిత విభాగాలతో కలిసి ప్రతి ఏడాది చార్‌దామ్ యాత్రను నిర్వహిస్తుంది. యాత్రికులకు సులభమైన, సౌకర్యవంతమైన యాత్ర కోసం, శాఖ ఈ క్రింది చర్యలను అమలు చేసింది:

చార్‌ధామ్ యాత్ర ఒక పవిత్ర ఘట్టమని, ఈ ప్రాంత భూభాగం, ఎత్తు కారణంగా వాతావరణ సూచనలు కీలకమని వారు తెలియజేశారు. యాత్రికుల భద్రత, సౌకర్యాన్ని నిర్ధారించడానికి భారత వాతావరణ శాఖ (ఐఎండి) యాత్రా కాలానికి ప్రత్యేకంగా రూపొందించిన ప్రత్యేక అంచనాలు, సలహాలను అందిస్తుంది.

కంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ లోక్ సభకు ఈ మేరకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

# వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం- కలెక్టర్

**-రెండవ విడత రుణమాఫీ నిధులు విడుదల**
**-సమస్యల పరిష్కారానికి 08685- 293312 టోల్ ఫ్రీ నెంబర్**
**-బ్యాంకర్లు సహకరించాలని ఆదేశం**
**-కలెక్టర్ హనుమంతు కె జెండగే**

నల్గొండ, జులై 30 : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి రైతుల మేలు కోసం ప్రత్యేకంగా రుణమాఫీ పథకం తీసు కొచ్చిందని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే అన్నారు. మంగళవారం రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ, కోఆపరేటివ్, బ్యాంకర్ల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభా ప్రాంగణం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రెండవ విడుత రుణ మాఫీ నిధుల విడుదల ప్రకటన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.

అనంతరం జిరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రెండవ విడుత రైతు రుణ మాఫీ నిధుల విడుదల పట్ల రైతులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో 17 రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతులు ముఖ్యమంత్రి సందేశాన్ని వీక్షిణించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి రైతుల మేలు కోసం రైతు రుణ మాఫీ పథకం తెచ్చిందని, 12 డిసెంబర్ 2018 నుండి 9-డిసెంబర్2023 వరకు రైతుల రుణాలకు సంబంధించి రెండు లక్షల వరకు రుణ మాఫీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈనెల 18న మొదటి రుణ మాఫీ క్రింద ఒక లక్ష రూపాయల వరకు జిల్లాలో 36,483 మంది రైతులకు రూ. 199 కోట్ల 87 లక్షలు రుణ మాఫీ చేశామని చెప్పారు. ప్రస్తుతం రెండవ విడుత రైతు రుణ మాఫీ క్రింద జిల్లాలో 16,143



మంది రైతు కుటుంబాలకు రూ. 165 కోట్ల, 87 లక్షల 29 వేల 511 రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని చెప్పారు. రైతులకు సకాలంలో రుణం అందిస్తే విత్తనాలు, పెట్టుబడికి ఉపయోగం అవుతుందని, రైతులకు రుణం భారంగా మారినందున రుణ మాఫీ చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో రైతులకు రుణమాఫీపై ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించడానికి 08685- 293312 టోల్ ఫ్రీ నెంబరులో సంప్రదించాలని, ప్రతి క్లస్టర్ రైతు వేదికలలో రైతులు తమ ఆధార్ వివరాలతో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదిస్తే వారు అన్ని విషయాలపై కావలసిన చర్యలు తీసుకుంటారని సూచించారు. బ్యాంకర్లు రుణమాఫీ ప్రక్రియలో కీలకపాత్ర పోషించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణ మాఫీని రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని, రెన్యువల్ చేయాలని సూచించారు.కార్యక్రమంలో రైతులు శ్రీశైలం, మంగమ్మ, మల్లేశం, శ్రీహరి, సావిత్రి తమకు రుణమాఫీ కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తిరిగి వ్యవసాయానికి పెట్టుబడిగా వాడతామని తెలిపారు. రైతులకు రుణ మాఫీ చెక్కులను జిల్లా కలెక్టరు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, ఏరువాక శాస్త్రవేత్త అనిల్ కుమార్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజరు శివరామకృష్ణ, జిల్లా సహకార అధికారి నాగమణి, అధికారులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్‌తో యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ భేటీ ..

అమరావతి, జులై 30 : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్స్ న్ భేటీ అయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులకు, అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టేందుకు ఉన్న అవకాశాలపై వీరి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వంతో కూడిన ప్రభుత్వ పాలన ఉందని, పెట్టుబడులను ప్రోత్సహించే సానుకూల దృక్పథం తమ ప్రభుత్వంలో ఉందని పవన్ కల్యాణ్ యూఎస్ కాన్సుల్ జనరల్ దృష్టికి తీసుకెళ్లారు. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకునే నైపుణ్యం కలిగిన యువత రాష్ట్రంలో ఉన్నారని, వారి ప్రతిభకు తగిన అవకాశాలు అందించడంలోనూ, ఉన్నత విద్యకు అమెరికా వెళ్ళేవారికీ తగిన సహకారం, మార్గనిర్దేశనం అందించాలని వారిని పవన్ కళ్యాణ్ కోరారు.

వన్యప్రాణులను అక్రమ రవాణా చేసినా.. అటవీ శాఖ ఉద్యోగులపై దాడి చేసినా కఠిన చర్యలు

రాష్ట్రంలో వన్య ప్రాణులను, జంతువులను వేటాడి, అక్రమ రవాణా చేసేవారిపై ఉపేక్షించవద్దని పవన్ కళ్యాణ్ రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లాలోని విజయపురి సౌత్ రేంజ్ అటవీ పరిధిలో వన్య ప్రాణి అలుగు (పంగోలియన్)ను వేటాడి అక్రమ రవాణా చేసే ముఠాను అదుపులోకి తీసుకొనేటప్పుడు అటవీ శాఖ ఉద్యోగులపై దాడి ఘటనపై మంగళవారం ఉదయం ఆరా





తీశారు.

వన్య ప్రాణులను, అటవీ సంపదకు నష్టం కలిగించినా, అక్రమ రవాణా చేసినా, ఉద్యోగులపై దాడులు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం అరణ్య భవన్ లో నిర్వహించిన గ్లోబల్ టైగర్ డే కార్యక్రమంలో తను చదువుకొనే రోజుల్లో ఒంగోలులో అలుగును కొందరు వ్యక్తులు కొట్టి చంపడం జరిగిందనే విషయాన్ని ప్రస్తావించానని ఈ సందర్భంగా పవన్ మరోసారి ప్రస్తావించారు.

విజయపురి సౌత్ అధికారులపై దాడి ఘటనపై పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఉప ముఖ్యమంత్రి ఫోన్లో మాట్లాడారు. ఘటన పూర్వాపరాలను తెలుసుకున్నారు. ఉద్యోగులపై దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ ప్రాంత పరిసరాల్లోని ప్రజలకు అటవీ, వన్యప్రాణి సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు.

# సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధన..

సింగరేణి భవన్, జులై 30 :: సింగరేణి పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విద్యా బోధనను ప్రవేశపెట్టడానికి యాజమాన్యం ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించింది. సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరాం ఆదేశించారు.

ఈ మేరకు రామగుండం-2 ఏరియాలోని యైటింక్లైన్ కాలనీలో ఉన్న సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనను ప్రవేశపెట్టేందుకు సంస్థ సిద్ధమైంది. ఇందుకోసం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ)కి దరఖాస్తు చేసింది. ఈ మేరకు చైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరాం సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

కాగా, కార్మికుల పిల్లలకు అత్యుత్తమ విద్య కోసం మొదట సెక్టార్-3 పాఠశాలలో సీబీఎస్ఈ బోధన ప్రారంభించాలని, అనంతరం శ్రీరాంపూర్ ఏరియాలోనూ దీన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పటికే సింగరేణిలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలలను ఆధునికీకరణ ప్రక్రియ ప్రారంభించారు. మౌలిక సదుపాయాలు, కంప్యూటర్లు, ల్యాబ్ తదితర సౌకర్యాల కోసం అవసరమైన అనుమతులు జారీ చేశారు. ఈ మేరకు సింగరేణి విద్యా శాఖ పర్యవేక్షణలో సివిల్ విభాగం ఆధ్వర్యంలో ఆధునికీకరణ పనులు మొదలయ్యాయి. సింగరేణి పాఠశాల్లో సీఈఎస్ఈ బోధనకు చొరవ తీసుకున్న సంస్థ



చైర్మన్కు కార్మికులు ధన్యవాదాలు తెలిపారు.

ఇక తెలంగాణ రాష్ట్ర సెకండరీ విద్యా వ్యవస్థ నుండి అబాఇ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్) వ్యవస్థ వరకు సింగరేణి పాఠశాలల్లో బోధన నిర్వహించడానికి తమకు అభ్యంతరం లేదని పేర్కొంటూ రాష్ట్ర విద్యాశాఖ నుండి సింగరేణి సంస్థ అనుమతి పత్రం (నో అబ్జెక్షన్ సర్టిఫికేట్) కూడా పొందింది. ఈ లేఖను జతచేస్తూ, దరఖాస్తును గత వారం అబాఇ బోర్డుకు ఆన్‌లైన్‌లో సమర్పించారు. వచ్చే ఏడాది నుంచి తమ పాఠశాలలో సీబీఎస్ఈ బోధనకు అనుమతించాలని సింగరేణి సంస్థ కేంద్ర విద్యాశాఖను అభ్యర్థించింది.

ఇక త్వరలోనే కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సీబీఎస్ఈ ప్రధాన కార్యాలయం నుంచి ఉన్నత స్థాయి బృందం త్వరలో సింగరేణి పాఠశాలను సందర్శించనుంది. ఈ బృందం సింగరేణి పాఠశాలను సందర్శించి తరగతి గదులు, పాఠశాల క్రీడా మైదానం, లేబొరేటరీలు, ఇతర మౌలిక సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించి తమ శాఖ ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనుంది.

మరో మూడు నెలల్లో ఈ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. తర్వాత ఇక్కడి సౌకర్యాలపై కేంద్ర విద్యాశాఖ సంతృప్తి చెందితే రామగుండం-2 ఏరియాలోని సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధన ప్రారంభించేందుకు తొలుత అనుమతించే అవకాశం ఉంది. ఇదే పాఠశాలలో గతేడాది 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విషయం తెలిసిందే.

# చరిత్ర సృష్టించిన భారత షూటర్ మనూ భాకర్

**- ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు**

పారిస్ జూలై 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: భారత షూటర్ మనూ భాకర్ చరిత్ర సృష్టించింది. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు గెలిచిన తొలి భారతీయ క్రీడాకారిణిగా ఆమె రికార్డు క్రియేట్ చేసింది.

మనూ భాకర్ తొలుత మహిళల10మీటర్ల ఎయిర్ పిస్టోల్ ఈవెంట్‌లో, ఆ తర్వాత 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో కాంస్య పతకాలు గెలిచింది.

గతంలో ఇండియా తరపున ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన అథ్లెట్లలో నార్మన్ ప్రిచార్డ్ ఉన్నారు. 1900 సంవత్సరంలో జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లోనే అతను ఆ రికార్డును అందుకున్నాడు. 200 మీటర్ల హార్డిల్స్, 200 మీటర్ల రేస్‌లో.. నార్మన్ ప్రిచార్డ్ సిల్వర్ పతకాలను గెలిచారు.

